# మనస్తత్వాలు

రచన :
శ్రీ ఐ. హనుమంతరావు.

'ఋణం కృత్వా, ఘృతం పీత్వా,' అన్నట్లు రామనాథంగారు అందులో ఘటికుడు. దీనినే తెలుగులో 'అప్పుచేసి పప్పుకూడు' అన్నారు పెద్దలు. ఎల్లా వుంటే లోకంలో చెలామణి అవుతారో తెలిసికోవడం చాలా అవుసరం. ఇంట్లో యీగలమోత, బయట పల్లకీ మోతలాగ వున్నవాళ్ళనే మెచ్చుతుంది యీ పాడు లోకం. మ్రింగ ముద్దలేక పోయినా మీసాలకు సంపెగ నూనె రాసిన వాళ్ళనే నాగరికులంటుంది సమాజం.

రామనాథంగారి యింటిపేరు కస్తూరివారు. కాని ఆ యింటికి వెళ్ళాలంటే ఆ యింటిలో వున్న గబ్బిలపు దుర్గంధం భరించగలిగితేనే వెళ్ళాలి. ఆయనమటుకు చాలా మేధావి. ఇంటికి వచ్చినవారికి అతిథి సత్కారం చేయడంలో ఆయనది అందెవేసిన చెయ్యి. కాని ఆయనగారి సహధర్మచారిణియయిన రత్తమ్మ గారు దాన్ని వ్యతిరేకించడంలో వెనుకాడదు. మొగం చూసి మాట, వళ్ళు చూసి పీట వెయ్యడంలో ఆమెంత తెలివైనవారు మరొకరు లేరనే చెప్పాలి. 'చచ్చిపోయిన బఱ్ఱె పగిలిపోయిన ముంతెడు పాలిచ్చేదని చెప్పుకుని మురిసిపోయే స్వభావం కలది ఆ మహా సాధ్వి. రామనాథంగారు ఏమీ లేకపోయిన రోజుకొక విస్త్రీపంచె చొక్కా తొడగటం చూచి చుట్టుపట్ల అమ్మలక్కలు మీరల్లా

*

కోయమత్తూరు విజయా ఫౌండ్రి స్వంతదారులు శ్రీ ఎ. రామస్వామి నాయుడుగారి పుత్రులూ, విజయా ఫౌండ్రి భాగస్తులూ అయిన శ్రీ ఆర్. వరదరాజన్, B.E. అమెరికాలో, వర్జీనియా పాలెటెక్నిక్‌లో ఎం. ఎస్. డిగ్రీ కోర్సుకు చదువుటకు, సమీపంలో అమెరికా వెళ్ళినారు.

కోయమత్తూరు విమానాశ్రయంలో పుర ప్రముఖులూ, పరిశ్రమదారులూ, శుభాశ్శీస్సులను కోరి వీడ్కోలిచ్చి పంపినారు.

*



శ్రీ ఆర్. వరదరాజ్, B.E.